ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

హుస్నాబాద్‌లో ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో తదితరులు

గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల అవగాహన ర్యాలీ

దుబ్బాక పట్టణంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు

- జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవం
- పెద్దఎత్తున ర్యాలీలు, మానవహారం

మిరుదొడ్డి, జనవరి 25: ప్రజాస్వామ్య దేశంలో ఓటు కీలకమని మిరుదొడ్డి తహసీల్దార్ హరికిషన్ కుమార్, ఎంఈవో ప్రవీన్ బాబు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మిరుదొడ్డి టౌన్‌లో విద్యార్థుల చేత ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

దుబ్బాక, జనవరి 25: ప్రతిఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కుమార్, తహసీల్దార్ సంజీవ్‌కుమార్ కోరారు. శనివారం రెవెన్యూ, మున్సిపల్ ఆధ్వర్యంలో దుబ్బాక పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం, ప్రతిజ్ఞ చేయించారు. 80 ఏండ్లు నిండిన వృద్ధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులను సన్మానించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరాశర్మ, ఎంఈవో ప్రభుదాస్, ఆర్ఐలు నర్సింహారెడ్డి, నరేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్పీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఓటరు దినోత్సవం

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 25: మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని రేబర్తిలో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. మద్దూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు మానవహారం నిర్వహించడంతో పాటు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రహీం, ఎంపీడీవో రామ్మోహన్, ఆర్ఐ రమేశ్, ఈసీ పరశురాములు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, మాధవ్‌జాదవ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

హుస్నాబాద్, జనవరి 25: 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు విధిగా ఓటరు నమోదు చేయించుకొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రామ్మూర్తి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదన్నారు. అర్హులైన యువతీ యువకులందరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంఈవో బండారి మనీల, పాఠశాల హెచ్ఎంలు ఎస్ వెంకటయ్య, వాసుదేవరెడ్డి, పీఈటీలు సావుల శ్రీనివాస్, సత్య నారాయణరెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, జనవరి 25: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాలలో ముగ్గుల పోటీలు, ఓటరుపై అవగాహన ర్యాలీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అనిత మాట్లాడారు. బాలుర డిగ్రీ , పీజీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 75వ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిక్కత్ అంజుమ్, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

కొండపాకలో....

కొండపాక(కుకునూరుపల్లి), జనవరి 25: కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ దిలీప్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఓటు హక్కు ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్‌నాయుడు, ఆర్ఐ బాలకిషన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అమరేందర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మద్దూరులో ఓటరు ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ రహీం

కొండపాకలో జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మిరుదొడ్డిలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

ప్రమాద బీమా చెక్కు అందజేత

వర్గల్, జనవరి 25: మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నీల యాదగిరి ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. శనివారం బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, సత్యం యాదవ్, కుమార్ యాదవ్, బీఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

బీఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ అభివృద్ధి

మున్సిపల్ పట్టణ ప్రగతిని ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లు

గజ్వేల్, జనవరి 25: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులను కేసీఆర్, హరీశ్‌రావు హయాంలోనే అభివృద్ధి చేసుకున్నామని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులను జ్ఞాపిక, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ భవన నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడంతో పాటు పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, డంపింగ్ యార్డు, రేడియల్ రోడ్లు, అధునాతన భవనాలు, ఎడ్యుకేషన్ హబ్‌ను మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో చేపట్టుకున్నామన్నారు. గజ్వేల్‌ను కేసీఆర్ అభివృద్ధి చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అంతకుముందు మున్సిపాలిటీ ప్రగతి నివేదికలను ఆవిష్కరించారు. వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కమిషనర్ నర్స య్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి

మాట్లాడుతున్న ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్ టౌన్, జనవరి 25: రాబోయే వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. మున్సిపల్ పాలకవర్గం సమావేశం శనివారం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్‌భగీరథ తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్‌మోటర్లు రిపేరు చేయించడంతో పాటు సామగ్రి సైతం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఫిబ్రవరి నుంచి ఎండలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఇప్పటినుంచే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో మున్సిపల్‌కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు నళినిదేవి, రమాదేవి, రవి, భాగ్యారెడ్డి, వేణు, రమేశ్, లావణ్య, కల్పన, రత్నమాల, హరీశ్, సుప్రజ, శ్రీనివాస్, రాజు, సరోజన, పద్మ, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్, లత, శ్రీలత పాల్గొన్నారు.

వైద్య శిబిరం సక్సెస్

రాయపోల్, జనవరి 25: దౌల్తాబాద్ మండలం దొమ్మాటలో శనివారం చాముండేశ్వరి గురు దత్త పీఠం కొడకండ్ల శ్రీరామ్‌శర్మ ఆధ్వర్యంలో కిమ్స్, సన్ షైన్ హైదరాబాద్ టీం విమలాకర్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 300 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజితావెంకట్‌రెడ్డి, అప్పవారి శ్రీనివాస్, బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్‌గౌడ్,డాక్టర్ల బృందం, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మీడియా హక్కులను హరిస్తామంటే ఊరుకోం

మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

బెజ్జంకి, జనవరి 25: మీడియా హక్కులను హరిస్తామంటే ఊరుకోమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ చేసే తప్పిదాలను ఎత్తు చూపుతున్న మీడియాపై కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేదిలేదన్నారు. ప్రతి గ్రామంలో వచ్చిన దరఖాస్తులుదారుల పేర్లు మాత్రమే చదివి, ఎంత మందికి ఇస్తారో చెప్పకుండా ప్రభుత్వం జారుకుందన్నారు. మండలంలో 10339 కుటుంబాలు ఉంటే కేవలం 994 మందికి మాత్రమే ఆత్మీయ భరోసా ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో నాయకులు రమేశ్, తిరుపతిరెడ్డి, మల్లేశం, దేవయ్య, స్వామి, శేఖర్‌బాబు, మోహన్, నరేశ్, సుదర్శన్, భూమయ్య, బాబు, అర్జున్ పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

బెక్కల్ ఆలయం హుండీలోని కానుకలను లెక్కిస్తున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 25: ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి ఆలయ హుండీని దేవాదాయ శాఖ సిద్దిపేట డివిజన్ పర్యవేక్షకురాలు విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ చొప్పరి మల్లేశం, ధర్మకర్తల మండలి, కోటిలింగాల సేవా సమితి, వివిధ ఆలయాల అధికారుల సమక్షంలో శనివారం 19.03.2024 నుంచి ఇప్పటి వరకు ఆలయ హుండీలో భక్తులు వేసిన కానుకలను లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పార్నంది విశ్వనాథ శర్మ మాట్లాడుతూ 313 రోజులకు రూ. 1,50,418 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన వేలం పాటలో కొబ్బరికాయల విక్రయం కోసం రూ. 36,500, ప్రసాదాల విక్రయం కోసం రూ .4732 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. హుండీ, వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ధూళిమిట్ట ఎస్‌బీఐలోని ఆలయం అకౌంట్‌లో జమ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు శివప్ప, ధర్మకర్తలు ఇమ్మడి శోభాపురుషోత్తం రెడ్డి, రాజపేట మల్లేశం, ధరావత్ సరిరాం, చెన్నోజు బ్రహ్మచారి, గండపల్లె సత్తయ్య, నాయకులు కోల సాయిలు, నలుగొప్పుల రాములు, కమలాకర్, భాషబోయిన నర్సింహులు పాల్గొన్నారు.

వరికి ప్రత్యామ్నాయంగా మక్క సాగు చేయాలి

మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

హుస్నాబాద్, జనవరి 25: వరి పంటకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మొక్కజొన్న పరిశోధన విభాగ అధిపతి డాక్టర్ నగేశ్‌కుమార్ సూచించారు. శనివారం హుస్నాబాద్ పట్టణ శివారులో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి విడుదల అయిన డీహెచ్ఎం 206 హైబ్రిడ్ రకం మొక్కజొన్న విత్తనాలతో సాగైన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకం విత్తనం నీటి ఎద్దడిని తట్టుకొని ఎండు తెగులును తట్టుకొని వానకాలం, యాసంగిలో అధిక దిగుబడులు వస్తాయన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు మల్లయ్య, డాక్టర్ భద్రు, డాక్టర్ వాణిశ్రీ, తోర్నాల పరిశోధన ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి, మండల వ్యవసాయాధికారి నాగరాజు, రైతు నమిలికొండ అయిలయ్య పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 25: మద్దూరు మండలంలోని రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్యాల ట్రెండ్స్ క్లాత్ షోరూమ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో ఎస్.రుచిత, ద్వితీయ స్థానంలో మహేశ్వరి, తృతీయ స్థానంలో ఎ.శృతి నిలిచారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం బాకి చంద్రభాను, షోరూమ్ బాధ్యులు ప్రభాకర్, మహేశ్, ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సాయిరమాదేవి

సిద్దిపేట టౌన్, జనవరి 25: ఖైదీలు జైలులో సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా జైలులో ఖైదీల హక్కులపై న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆము మాట్లాడుతూ.. ఖైదీలను పోలీసులు అరెస్టు చేస్తే కారణం అడగవచ్చన్నారు.క్రిమినల్ కేసుల్లో మహిళలను రాత్రి సమయంలో అరెస్ట్ చేయ కూడదన్నారు. కార్యక్రమంలో జడ్జి స్వాతి రెడ్డి, జైలు సూపరింటెండెంట్ వికాస్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

తాడూరులో ఆందోళన

చేర్యాల, జనవరి 25: మండలంలోని తాడూరులో శనివారం నంగునూరు మండలం ఖానాపూర్‌కు చెందిన పలువురు గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ నెల 23న తాడూరుకు చెందిన గిరుక నర్సింహులు నంగునూరు మండలంలోని నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయానికి వెళ్లి మొక్కులు తీర్చుకుని రాత్రి స్వగ్రామానికి ట్రాక్టర్‌లో వస్తున్న క్రమంలో ఖానాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు.ఈ ఘటన అనంతరం ఇరువర్గాలు శుక్రవారం కూర్చొని ఒప్పందానికి వచ్చారు. శనివారం గాయపడ్డవారిలో ఒక వ్యక్తి మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు,గ్రామస్తులు మృతదేహంతో తరలివచ్చి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని తాడూరులో నర్సింహులు ఇంటి ఎదుట ఆందోళన దిగారు. ఈ విషయం తెలుసుకున్న చేర్యాల సీఐ శ్రీను, ఎస్సై నీరేశ్, నంగునూరు మండల పోలీసులు ఇరువర్గాలను నచ్చజెప్పడంతో ఖానాపూర్ వాసులు ఆందోళన విరమించారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులు

హుస్నాబాద్, జనవరి 25: హుస్నాబాద్ పట్టణంలోని గాంధీచౌక్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహావిష్కరణలో అధికారులు ప్రొటోకాల్ పాటించలేదని, వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నాయకులు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ఆవిష్కరణ శిలాఫలకంపై కలెక్టర్ ఇచ్చిన పేర్లకు బదులు అదనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పేరు చేర్చారని ఆరోపించారు. పట్టణంలోని రాజకీయ పార్టీలకు, ప్రముఖులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆగమేఘాలమీద మంత్రి పొన్నం ప్రభాకర్‌చే గాంధీ విగ్రహం ఆవిష్కరించారని విమర్శించారు. శిలాఫలకాన్ని వెంటనే సరిచేసి తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఎనగందుల శంకర్, నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



బహిరంగ సభకు తరలివెళ్తున్న సీపీఎం నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), జనవరి 25: అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డిలో జరిగిన సీపీఎం నాలుగో బహిరంగ సభకు మద్దూరు నుంచి సీపీఎం నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల పేరిట ప్రజలను రేవంత్ సర్కార్ మోసం చేస్తున్నదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎ మండల కార్యదర్శి ఎండీ షఫీ, బేజాడి మల్లారెడ్డి, సుంకోజు ప్రశాంత్, నారదాసు కనకయ్య, అల్ద రమేశ్, యాదగిరి, రాజు, మల్లేశం, భిక్షపతి, మధు, నవీన్ పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో రైతు ఆదిరాములు

చికిత్స పొందుతున్న రైతు రాములు

చేర్యాల, జనవరి 25: మండలంలోని చుంచనకోటకు చెందిన ఆదిరాములు అనే రైతు ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.తన సొంత వ్యవసాయ భూమిలో రాములు నాటు వేసుకున్నాడని, అతడి అన్న ఆది శ్రీనివాస్ పలువురితో కలిసి బోరుబావి స్టార్టర్, పైపులు పగులగొట్టి వారు నాటు వేసిన పొలం దున్నడంతో రైతు రాములు ఈ నెల 19న సీపీని ఆశ్రయించినట్లు తెలిపారు. ఈనెల 21న చేర్యాల పోలీసులను కలిసి స్టార్టర్ ఇప్పించాలని కోరినప్పటికి వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. తన కున్న నాలుగు ఎకరాల పొలం ఎండిపోతుందనే ఆవేదనతో ఈ నెల 24న సిద్దిపేట సీపీ కార్యాలయం ఆవరణలో పురుగుల మందు తాగినట్లు తెలిపారు. దీనిని గమనించిన పోలీసులు రాములను దవాఖానలో చేర్పించడంతో చికిత్స పొందుతున్నాడు. రైతు కుటుంబానికి పోలీసులు తగు విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడితోపాటు పలువురు కోరారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న రాజయ్య

గజ్వేల్, జనవరి 25: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని వార్డులను బీఆర్ఎస్ హయాం లోనే అభివృద్ధి చేసుకున్నామని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పట్టణంలో సమస్య తీరిందని, తమ పాలకమండలి హయాంలోనే అభివృద్ధి పనులు అధికంగా జరిగాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్లు చందనారవీందర్, గోపాల్‌రెడ్డి, నాయకులు ఇస్మాయిల్, జాఫర్‌ఖాన్, ఆకుల దేవేందర్, నవాజ్ పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

గజ్వేల్ మాజీ ఎంపీపీ ఎన్సీ రాజయ్య విగ్రహం ఏర్పాటుకు పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం సమీపంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి భూమి పూజచేశారు. ఎన్సీ సంతోష్ కుమార్, లక్ష్మయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.

మీనాజీపేటలో పాల ఉత్పత్తుల ప్రదర్శన

వర్గల్,జనవరి 25: మీనాజీపేటలో శనివారం ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, గోపాలమిత్ర సంయుక్తంగా నిర్వహించిన పాల ఉత్పత్తుల ప్రదర్శన పాడి రైతుల్లో ఆసక్తిని పెంచింది. పశుపోషణ, పాల దిగుబడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. పాల దిగుబడి ప్రదర్శనలో గ్రామానికి చెందిన అశోక్‌కు చెందిన ఆవు 7 లీటర్ల పాలు ఇవ్వగా, శంకర్‌కు చెందిన బర్రె 6 లీటర్ల పాల దిగుబడితో రెండో స్థానం లో నిలిచిందని గోపాలమిత్ర సూపర్‌వైజర్ జాలిగామ భాస్కర్‌గౌడ్ తెలిపారు. పాడి రైతులకు బహుమతులు అందజేశారు. గోపాలమిత్ర సభ్యులు, పాల కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధూళిమిట్ట హైస్కూల్‌లో 'మాక్ పోలింగ్'

ధూళిమిట్ట: క్యూలో ఉన్న విద్యార్థులు

మద్దూరు(ధూళిమిట్ట),జనవరి25: ధూళిమిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. టెన్త్ విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ చేశారు. పోటీ చేసిన అభ్యర్థులకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించిన పాఠశాల హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి విద్యార్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించారు. ఉపాధ్యాయులు రాములు, రంజిత్ మాట్లాడుతూ పోలింగ్ సరళి, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత, పౌరుడి బాధ్యతలు, నాయకత్వ లక్షణాలు వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్‌గా రమ్య, ఆర్డీవోగా రక్షిత, తహసీల్దార్‌గా వర్షిణి, ఎస్సైగా ప్రణతి, పీవోగా అభిరా, ఏపీవో అక్షయ వ్యవహరించారు.

ఇందుప్రియాల్‌లో

రాయపోల్,జనవరి 25: దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అష్రల్ హుస్సేన్ ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనర్హుల జాబితాపై ఫిర్యాదు

నారాయణరావుపేట, జనవరి 25: ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికారులు డబ్బులు తీసుకొని ఎంపిక చేశారని మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామస్తులు ఆరోపించారు. శనివారం నారాయణరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీరాములు, తహసీల్దార్ హైమద్‌ఖాన్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ఇంటింటికీ వెళ్లి ఫొటోలు తీసి, ఆన్‌లైన్‌లో బిల్డింగ్ ఉన్న వారికి గుడిసెలో ఉన్నట్లు ఫొటోలు తీసి ఆన్‌లైన్ చేశారని, అలాంటి వారి పేర్లు లబ్ధిదారుల ఎంపిక జాబితాలో గ్రామ సభలో ప్రకటించారని మండిపడ్డారు. ఏండ్ల తరబడి ఇండ్లు లేకుండా ఉన్న నిజమైన అర్హులకు జాబితాలో చోటు దక్కలేదన్నారు. తమకు న్యాయం చేసి ఇల్లు మంజూరు చేయాలని ఎంపీడీవోను కోరారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

చేర్యాల, జనవరి 25: మండలంలోని వీరన్నపేట ఎంపీపీఎస్‌లో శనివారం రూ. 7500 విలువైన ట్రై,బెల్ట్, బ్యాడ్జీలను గ్రామస్తుడు పొన్నబోయిన కరుణాకర్ విరాళంగా ప్రకటించడంతో ఎంఈవో ఆర్.కిష్యయ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. మామిడాల రాము విద్యార్థుల ఆట పోటీల్లో విజేతలకు రూ.5వేలు విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలిపాక భిక్షపతి, మాజీ ఎంపీటీసీ ఎలికట్టె శివశంకర్‌గౌడ్, హెచ్ఎం జంగిటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పోగుల యాదగిరి, కామిడి ప్రభాకర్‌రెడ్డి, పాక చంద్రమౌళి, జీవిత, జ్యోతి పాల్గొన్నారు.

కంటి పరీక్ష శిబిరం

చేర్యాల, జనవరి 25: పట్టణంలోని షాదీ ఖానలో శనివారం మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖాజా ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన సౌజన్యంతో ఉచిత కంటి పరీక్ష శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు పరీక్షలు చేయడంతో పాటు శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న వారిని నాగులబండ